జలజీవన్ మిషన్ పనులు తనిఖీ

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనంద పురం మండలంలో మండలం గొట్టి పల్లి గ్రామంలో ప్రధాన మంత్రి మోదీ జలజీవన్ మిషన్ ఇంటింటి కులాయిలు నిమిత్తం పనులు నడుస్తున్న సదర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బిజేపి నాయకులు డి.పి.జే.ఎస్.వి. రత్నం, గ్రామం లో నడుస్తున్న జలజీవన్ మిషన్ పనులు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్లు స్వచ్ఛమైన, సురక్షితమైన నీటినీ అందించడం మే జలజీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశం 80% పైగా గ్రామీణ కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు మల్లారపు కృష్ణ, బురాపు అప్పలరాజు స్థానిక బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - పెదగంట్యాడ : బానోజీ తోట, పెదగంట్యాడలో గల టిడ్కో హౌసింగ్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఆదివారం బానోజితోట, పెద గంట్యాడ టిడ్కో గృహ సముదాయాలు టిడ్కో గృహ లబ్ధిదారులతో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశం లో గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ టిడ్కో హౌసింగ్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సిపిఐ పార్టీ పోరు సాగిస్తున్నదని అన్నారు. టిడ్కో గృహ లబ్ధి దారుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యం లో రెండు నెలలుగా అధికారులకు విజ్ఞప్తి చేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. జివిఎంసి, టాటా ప్రాజెక్టు, టిడ్కో అధి కారులను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగిందని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరిచేందుకు అధికార యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వం లబ్ధి దారులకు కనీస సౌకర్యాలు కల్పించక పోగా, బ్యాంకులు మాత్రం ఈ ఎంఐలు కట్టాలని, ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. తక్షణమే లబ్దిదారుల సమస్యలు పరిష్కారం కానట్లయితే సిపిఐ పార్టీ ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశాలలో సిపిఐ నాయకులు జి.ఆనంద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.వనజాక్షి, టిడ్కో గృహ లబ్ధి దారుల సంఘం నాయకులు ఎస్.కృష్ణారావు, తిరుమలరావు, ఎం.ఆర్‌వి.రమేష్, పి.అప్పలరాజు, భాస్కర్‌రావు, శేఖర్, ఖాన్, రహీన, స్వర్ణలత, డి.రమాదేవి పాల్గొన్నారు.

వెంకటాద్రిపై రెండో రోజు మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి : ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, ఉత్తరాంధ్ర తిరుపతి పెందుర్తి వెంకటాద్రిపై శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు రెండో రోజు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు లక్ష్మీ అమ్మవారికి శ్రీ సూక్త సహిత కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర - ఆనందపురం : విశాఖపట్నం జిల్లా పీఎంపాలెం జీవీఎంసీ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్న ఓపెన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కరాటి ఛాంపియన్షిప్ పోటీల్లో షాడో షూటో ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యధిక పథకాలు సాధించారు. ఆనందపురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న షాడో షూటింగ్ కరాటి అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కుప్పా రేవంత్ కుమార్ (7) ఖాతా విభాగంలో గోల్డ్ మెడల్, కక్కల నిఖిలేశ్వర్(10) ఖాతా విభాగంలో బ్రౌన్ మెడల్, సినగం వికాస్ గోల్డ్ మెడల్, సంజయ్ బ్రాంజ్ మెడల్, ముడసల సిద్దు ఖాతా విభాగంలో గోల్డ్ మెడల్ ,పథకాలు సాధించిన పిల్లలకు వాళ్ళ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు షాడో షూటోకాన్ కరాటే అకాడమీ ముగడ వెంకటరమణ యాదవ్, జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్ రామలక్ష్మి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్‌లో సత్తా చాటిన గోపీనాథ్

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఆదివారం జింక మైదానంలో జరిగిన సీనియర్ క్రికెట్ మ్యాచ్ ఏ మరియు బి టీమ్ మధ్య జరిగింది. ముందుగా ఏ టీం టాస్ గెలిచి బ్యాటింగ్ చేశారు. బి టీం పై ఏ టీం గెలిచింది. ఏటీంలో ఓపెనర్ గా దిగిన యాక్ట్ మేనేజర్ గోపీనాథ్ 64 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. ఏ జట్టు 158 పరుగులు చేయగా అనంతరం బీ జట్టు బ్యాటింగ్ చేపట్టింది. బీ జట్టు 120 పరుగులు కె ఆల్ అవుట్ అయ్యారు. గోపీనాథ్ మూడు ఓవర్లు చేసి రెండు వికెట్లు తీశారు. గోపీనాథ్ ఆడు బ్యాటింగ్ లోను ఇటు బౌలింగ్లను తన సత్తా చాటుకున్నారు. ఈ మ్యాచ్ లో గోపీనాథ్‌కి మేన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు ఇవ్వడం విశేషం. ఈ మ్యాచ్లో గోపీనాథ్ చూపిన ప్రతిభకు అందరూ అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - తగరపువలస : మండలంలోని తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో 1995 నుండి 2001 వరకు విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రతి ఏడాది ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఒకరికొకరు వారి కష్ట సుఖాలను వారి పరిస్థితులను తెలియజే సుకుంటారు. పాఠశాల విద్యను అభ్యసించి సుమారు 25 సంవత్సరాలు ఆయన సందర్భంగా ఎంతో ఘనంగా ఈ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ బ్యాచ్ లో మగవారితో పాటు అప్పటి విద్యను అభ్యసించిన ఆడవారు కూడా ప్రతి ఏడాది పాల్గొనడం మరో విశేషం. ప్రతి ఏడాది ఇలాగే ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుందామని ఒకరికొకరు వాగ్దానం చేసుకున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థుల్లో ఒకరు అనారోగ్యానికి గురి అవ్వడంతో ఈ బ్యాచ్ విద్యార్థుల్లో ప్రతి ఒక్కరూ వారికి తోచినంత ఆర్థిక సహాయం చేసి ఒక నిధిగా ఏర్పాటు చేసి తమతో పాటు చదువుకున్న తమ తోటి విద్యార్థికి ఎంతో కొంత ఆర్థిక చేయాలని తీర్మానించుకున్నారు. ఈ విధంగా ప్రతి ఏడాది ఎవరో ఒకరికి ఆర్థికంగా సహాయం చేస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వచ్చే ఏడాది సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిద్దామని ఈ మ్యాచ్ విద్యార్థులు ప్రతి ఒక్కరు వారి కుటుంబాలతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని గౌరవంగా సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకుందామని నిర్ణయించుకున్నారు. అనంతరం స్థానిక గ్రామంలో తమకు విద్యాభివృద్ధిలో నేర్పిన అప్పలరాజు మాస్టారు ఈ యొక్క సమావేశానికి హాజరవడంతో పూర్వ విద్యార్థులు అంతా ఎంతో ఆనందంతో అతనితో తమ కష్టసుఖాలను పాలుపంచుకుని అనంతరం అక్కడి నుంచి ఎవరి ఇంటికి వారు నిష్క్రమించారు.

భక్తులు సౌకర్యాలు మెరుగు పరచాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నూతన కార్య నిర్వహ ణాధికారి. కె.సుబ్బా రావు మొదటిసారిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రాజు, రాంబాబు, ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి నక్కా ఆనంద్ కుమార్ వారి బృందంతో కలిసి గంగాధర, రామాలయం, ప్రసాదం స్కీం పనులు స్వామి వారి నిత్య అన్న ప్రసాదం మరియు వివిధ ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకు సౌకర్యాలు మెరుగువరచాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజుకు సూచించారు భక్తులు ఇబ్బందులు పడకుండా క్యూలైన్లు ఎక్కడకక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు స్వీకరించే ఉచిత అన్న ప్రసాదం నాణ్యత ను తనిఖీ చేశారు.. నాణ్యత బాగుందంటూ భక్తులు చెప్పడంతో ఈ ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరము ఆనంద నిలయం లో ఇంజనీరింగ్ అధికారులు సహాయ కార్య నిర్వహణ అధికారులు పర్యవేక్షణ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి స్వామివారి ఆలయంలో జరగబోయే పలు కార్యక్రమాలు పై సంయుక్తంగా పనిచేయాలని కోరారు.

సమాజం కోసం బ్రహ్మకుమారీల నిస్వార్థ సేవ!

మాజీ కార్పొరేటర్ శరగడం చిన్న అప్పలనాయుడు

విశాలాంధ్ర - పెందుర్తి : మంచి సమాజం కోసం బ్రహ్మకుమారీలు నిస్వార్థంగా సేవ చేస్తున్నారని మాజీ కార్పొరేటర్ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శరగడం చిన్న అప్పలనాయుడు పేర్కొన్నారు. జీవీఎంసీ 96వ వార్డు ఎల్ఐసి కాలనీలో బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు భక్తిప్రపత్తులతో సాగుతు న్నాయి. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన అప్పలనాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి, ఆదివారం నాటి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ పరివర్తన స్వయం ప్రవర్తన ద్వారా సాధ్యమవుతుందన్న భావనతో బ్రహ్మకుమారీలు ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించడం ద్వారా సమాజంలోని రుగ్మతలను పోగొట్టవచ్చునని చిన అప్పలనాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రహ్మకుమారిస్ ప్రతినిధి సిస్టర్ భవాని మాట్లాడుతూ రాజ సాధన ద్వారా జీవితంలో సుఖసంతోషాలను సముపార్జించుకోవచ్చునని స్పష్టం చేశారు.

పీఎస్ నాయుడు కుమారుడు పెళ్లి వేడుకల్లో కూటమి నాయకులు

విశాలాంధ్ర - పెందుర్తి : ప్రముఖ న్యాయవాది పిఎస్ నాయుడు కుమారుడు పెళ్లి వేడుకలు జీవీఎంసీ 95 వ వార్డు చీమలాపల్లి సమీపంలోని మీనాక్షి కన్వెన్షన్ హాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. నూతన దంపతులను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు, పెందుర్తి ఎమ్మెల్యే వంచకర్ల రమేష్ బాబు, కార్పొరేటర్లు ముమ్మన దేముడు, బల్ల శ్రీనివాసరావు సహా కూటమి నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు ఆశీర్వదించారు.

యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కొమ్మాది : జీవీఎంసీ ఐదో వార్డు పరిధిలో శివశక్తి నగర్ లో యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. విజయశ్రీ ఆసుపత్రి ఎండి బగాది సునీల్ కుమార్ సారథ్యంలో రోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. న్యూరాలజీ వైద్య నిపుణులు బగాది సునీల్ కుమార్, ఎండోక్రైనాలజీ వైద్య నిపుణులు పైడి వేణు మాధవిలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కళింగ సంక్షేమ సేవా సంఘం మధురవాడ జోన్ అధ్యక్షులు బగాది లక్ష్మణరావు, ఆర్ వెంకట్ రమణ, తమ్మినేని శేఖర్, గురుగుబెల్లి నగేష్, అమరాపు రవి, ఈ మంది శ్రీను, కొల్లి సతీష్, నాగరాజు సుబ్బ రాజు, బగాది జగదీశ్వరరావు, ఇమంది అశోక్ పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ట గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి సూర్యనగర్ పార్క్ పక్కన సంపత్ వినాయక ఆలయం ఆవరణలో ఈ నెల 9న, గౌరి పశుపతి, వల్లి దేవ సమేత సుబ్రహ్మణ్యం స్వామి, కాల భైరవ, నవ గ్రహలు ప్రతిష్టకు సంబంధించిన గోడ పత్రికను జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఆదివారం ఆవిష్క రించారు. పీలా శ్రీనివాసరావు కార్యాలయంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దిట్టకవి స్వాతి, ఆలయ నిర్వాహకులు వేంపరాల వెంకటేశ్వర్లు, కీర్తి కామేశ్వరరావు మాట్లాడుతూ మార్చి 7 నుండి 9 వరకు ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించి, 9న భారీ అన్న సమారాధన జరప నున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హెచ్.ఎస్.రామకృష్ణ, హారిక, సైలెందా, కృష్ణ, అవధాని, లక్ష్మి ఆలయ పురోహితులు రాజుబాబు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణమూర్తి అరెస్టు అన్యాయం

భారత నాస్తిక సమాజం

విశాలాంధ్ర - విశాఖ : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి అరెస్టు పోలీసుల తొందరపాటు చర్య అని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ కన్వీనర్ జె.రవి, కేంద్ర నాయకులు టి శ్రీరామమూర్తి విమర్శించారు. కోవిడ్ సమయంలో గోపాలపట్నం సమీపంలోని ఎల్జీ పాలిమర్స్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల విషవాయువులు లీకై వందలాది మంది అస్వస్థతకు గురికావడమే కాకుండా పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఆ సమయంలో బాధితులను మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని, బాధితులకు కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్య సదుపాయం కల్పించాలని, అస్వస్థతకు గురైన వారికి ంమెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ శ్రేణులు ఆందోళన చేసారని తెలిపారు. అయితే కరోనా నిబంధనలు ఉల్లంఘించారని అప్పట్లో సత్యనారాయణ మూర్తిపై పోలీసులు కేసు నమోదు చేయడం, అది పెండింగ్ లో ఉండడం జరిగిందన్నారు. ఆ కేసు విషయమై ఆయన్ని స్టేషన్ కి పిలిపించి అరెస్టు చేయడం, కోర్టు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. సత్యనారాయణ మూర్తి ఎప్పుడూ నగరంలో అందుబాటులో ఉండే వ్యక్తి అని, ఒక ప్రజా నాయకునికి కనీసం రీకాల్ పిటిషన్ వేసుకునే సమయం ఇవ్వకుండా శని, ఆదివారాలు కోర్టుకు సెలవులు అని తెలిసి అరెస్టు చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడే నాయకులు ఇటువంటి చర్యల పట్ల భయపడరనీ, వారు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటారని వారు అన్నారు.

ఈ నెల 14 సింహాద్రి నాథుని పెళ్లి చూపులు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారు పెళ్ళిచూపులకు బయలుదేరేందుకు అయ్యవారు తమ పల్లకిని దేవాలయ అర్చక స్వాములు, అధికారులు రంగం సిద్ధం చేయిస్తున్నారు. ఈ నెల 14న స్వామివారు తొలి పొద్దు నిత్యం జరిగే పూజలన్నీ జరిపించుకుని సర్వాంగ సుందరంగ ముస్తాబై మెట్ల మార్గం వెంబడి కొండ క్రిందకు చేరుకుని పెళ్ళి చూపులు నిమిత్తం తమ సోదరి, అడవివరం గ్రామదేవత అయిన పైడితల్లమ్మ ఇంటికి (ఆలయానికి) పల్లకిలో వెళ్తారు. పెరుమాళ్ళు తమ సోదరి ఇంటివద్దకు చేరుకొని ని కూతుర్ని తనకిచ్చి వివాహం చేయమని అర్చక స్వాములు స్వామివారి తరపున అడుగుతారు. అందుకు స్వామివారి సోదరి అంగీకరించదు. అయ్యవారు సోదరిపై అలిగి తన ఉద్యానవనం (పూలతోట) కు చేరుకొని కోపం తగ్గిగాక తిరిగి సోదరి దగ్గరకు వెళ్ళి నీ కుమార్తె తో వివాహం జరిపిస్తావా లేదా అని మొండి పట్టుపట్టగానే , చేసేదేమీ లేక పైడితల్లమ్మ సరే అని నాకూతుర్ని నీకిచ్చి వివాహం చేస్తాను అని అమ్మవారు సమ్మతిస్తుంది. అందుకు అయ్యవారు అనందం పట్టలేక ఎగిరి గంతు లేసి తమ పరివారంతో కలసి చుర్ణోత్సవం (రంగుల హెూలీ) చల్లుకుంటూ పుష్కరణి సత్రంకు చేరుకుంటారు. అనంతరం అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేయించి పెరుమాళ్ళకు పెళ్లి పనులు మొదలు పెట్టేందుకు అధికారులతో మంతనాలు జరుపుతారు. అనంతరం అయ్యవారికి పానంకం ఆరగింపు పెట్టి తరువాత అయ్యోర్లు భక్తులకు పానకం పంచిపెడతారు. స్వామివారు కొండక్రింద తిరువీధిలో ఊరేగుతూ భక్తులందరికీ మాపెళ్ళి నిశ్చయమైంది అంతా మా వివాహ వేడుకలను తిలకించేందుకు తవరలోనే ఆహ్వానం పంపుతాం అని హుకుం జారిచేస్తారు. భక్తులు పరవసంతో అయ్యవారికి ఎవరికీవారు తోచిన విదంగా నైవేద్యాలు సమర్పించి అందరికి ఆ నైవేద్యం పంచి పెడతారు. తిరువీధి అనంతరం మెట్లమార్గం వెంబడి కొండపైన తమ మందిరానికి చేరుకుంటారు.

మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ

విశాలాంధ్ర - పెందుర్తి : మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా పేర్కొన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా నెలవంకను దర్శించుకున్న ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీకగా నిలిచేది రంజాన్ మాసం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులు ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి మూడు పూటలా నమాజ్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు.

నిబంధనలు అతిక్రమించిన వాహనాలు సీజ్

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : విశాఖ పట్నంలో చట్టవిరుద్ధంగా రేసింగ్‌లు, మోటారు వాహన చట్టాలను ఉల్లంఘిస్తూ రోడ్లపై ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న వారిపై విశాఖపట్నం ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. పోలీస్ కమిషనర్, విశాఖపట్నం సిటీ వారి ఆదేశాలతో ఏసీబీ జోన్ 1-1 ట్రాఫిక్ వారి పర్యవేక్షణలో, 3 టౌన్, ద్వారకా మరియు నార్త్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, నగరంలో రైడ్స్ నిర్వహించి 38 మంది రేసర్స్ ను మరియు వారి యొక్క 38 మోటార్ సైకిల్ లను పట్టుకొని వారి బైక్ లను సీజ్ చేసి అనంతరం వారిని గౌరవ న్యాయస్థానం లో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వెల్లడించారు. భారత మోటారు వాహన చట్టం-1988లోని సెక్షన్ 190 ప్రకారం చట్టవిరుద్ధమైన రేసింగ్‌లు, మోటారు వాహన చట్టాలను ఉల్లంఘించడం నేరం.3 నెలలు జైలు శిక్ష లేదా 5000/- జరిమానా, ఇదే రెండో సారి చేస్తే 10000/- జరిమానా, ఒక సంవత్సరం జైలు శిక్ష, మానవ ప్రాణాలకు లేదా ఇతరుల వ్యక్తిగత భద్రతకు హాని కలిగించే విధంగా తొందర పాటుగా లేదా నిర్లక్ష్యంగా ఏదైనా చర్య చేస్తే బిఎన్ఎస్ 125, ద్వారా 3నెలలు జైలు శిక్ష లేదా 2500/- జరిమానా,నేర తీవ్రతను బట్టి డ్రైవింగ్ లైసెన్సులను కూడా రద్దు చేసే అవకాశం ఉందనీ, రోడ్లపై చట్టవిరుద్ధమైన రేసింగ్‌లకు పాల్పడ వద్దని, మోటారు వాహన చట్టాలను తప్పనిసరిగా పాటిం చాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైలెన్సర్లను మార్పు చేసి అధిక శబ్దం వచ్చేలా చేయడం వలన ప్రజలకు మరియు వృద్ధులకు చాల ఇబ్బందిగా ఉంది అని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.మెకానిక్ షాపుల వారు ఇకపై అటువంటి సైలెన్సర్లను వాహనాలకు అమర్చ కుండా నియంత్రణ పాటించాలని పోలీసులు ఆదేశించారు.ఈ చర్యల ద్వారా రోడ్లపై ప్రమాదాలను తగ్గించాలని, ప్రజల భద్రతను కాపాడాలని ట్రాఫిక్ పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

IN THE HONOURABLE COURT OF VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S 139/2013
Between :
Sri.Pentakota RamuNaidu (died) &12 others.... petitioners
And
Sri.**koruvada Nageswara Rao**& 8 others.... Respondents
D6 : **Kum. Koruvada Surya Kalavathi,** D/o late Koruvada Trinath alias Trinadha Rao Hindu aged 30 Years residing at D. No.37-3-17. Gajapathi nagar, Kancharapalem, Visakhapatnam.
D7 : **Sri. Pydada Venkata Rao,** H/o late Ramanamma, Hindu aged about 50 Years residing at D. No. 2-86/1, chintalapalem, Pendurthi Mandal.
D8 : **Sri . Pydada Ganesh**, S/o late Ramanamma Hindu aged about 34 Years residing at rest-do-
D9 : **Smt. Pydada Durga,** D/o late Ramanamma hindu aged 32 Years, residing at rest-do-
NOTICE
Please take notice that the Plaintiffs filed this suit againist you and others, and the same is coming up for your notice, therefore you are required to attend before the coutr on **17/03/2025** at **10-30 am** to submit your objections else, the suit will be decided in your absence.
(By order of the Honourable Court)
Hg.17-03-2025
N.SAIKRISHANA, ADVOCATE
VISAKHAPATNAM
CELL : 8143261769

విలువలతో కూడిన విద్యను పిల్లలకు అందించాలి

విశాలాంధ్ర - ఆనందపురం : బాల బాలికలకు చిన్నతనం నుండే విలువలతో కూడిన విద్యను అందించాలని ది సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆనందపురం కూడలి బిపి కల్లాలు రోడ్డులో గల ది ఐ స్కూల్ (ప్లే స్కూల్) రెండవ వార్షికోత్సవాన్ని శ్రీముద్రా స్కూల్ (గ్రౌండ్స్) లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కాకర సురేష్ కుమార్, ప్రిన్సిపల్ కుప్ప లహరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు, తల్లిదండ్రులకు విద్యపై మరియు వాళ్ళ యొక్క ఆలోచనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువు పట్ల తల్లిదండ్రులు కూడా తగిన శ్రద్ధ వహించాలన్నారు. ఒక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడైన కాకర సురేష్ కుమార్ విలువలతో కూడినటువంటి వ్యక్తి అని అలాంటి వ్యక్తి ఈ పాఠశాల నెలకొల్పడంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పాఠశాల డైరెక్టర్ కాకర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆనందపురం మండలంలో ఈ పాఠశాలను లాభ పేక్ష ధ్యేయం కాకుండా పిల్లలకు నైతిక విలువలతో కూడినటువంటి విద్యను అందించాలని ఈ పాఠశాలను స్థాపించామన్నారు. పాఠశాల నివేదికను ప్రిన్సిపల్ కుప్పలహరి అందించారు. ఈ సందర్భంగా కేజీ 2 విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులకు ఆకర్షిం చాయి. ఈ కార్యక్రమంలో ఐటిబిపి అసిస్టెంట్ కమాండర్ వైన్‌పతి, సీనియర్ నాయకులు కాకర వెంకటరమణ, శ్రీ భవాని ఇన్ఫ్రా మేనేజ్మెంట్ డైరెక్టర్ అక్కిరెడ్డి గణేష్ రాజు, స్టూడెంట్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు బసవ కృష్ణ మూర్తి, వెంపాడ వెల్ఫేర్ ట్రస్ట్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, ఆంధ్రప్రభ సీనియర్ ఆంధ్రప్రభ సీనియర్ విలేకరి డబ్బీరు విజయ్ కుమార్, శ్రీ ముద్ర స్కూల్ డైరెక్టర్ పల్లి వీరస్వామి, యువ నాయకులు కోరాడ వైకుంఠం, మరుపిల్ల సాయి జ్ఞానేశ్వర్, ప్రజా హక్కుల జిల్లా కన్వీనర్ బొద్దపు బంగారు రాజు, పాఠశాల సిబ్బంది విద్యార్థుల,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జై జవాన్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం

400 మందికి అన్నదానం

విశాలాంధ్ర - ఆనందపురం : జైజవాన్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆనందపురం మండలం వేములవలస కూడలిలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుప్ప రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు అభాగ్యులు, నిరాశ్రయులు, నిరుపేదలకు 400 మందికి అన్నదానాన్ని చేశారు. ఈ సందర్భంగా జై జవాన్ ఫౌండేషన్ కౌశాధికారి కుప్ప రామలక్ష్మి మాట్లాడుతూ జై జవాన్ ఫౌండేషన్ స్థాపించి గడిచిన మూడు సంవత్సరాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వాళ్ళకి రక్తం అందిస్తూ ఎంతో మంది కి తమ తోర్పాటును అందిస్తున్నామన్నారు రోడ్డు సైడ్ ఉన్నటు వంటి అభాగ్యులకు, అనాథాశ్రమలకు వృద్ధాశ్రమలకు అన్నదానం చేస్తున్నట్లు ఆవిడ వివరించారు. క్యాన్సర్ పేషెంట్లకు, కిడ్నీ బాధితులకు పేద వాళ్లకి ధన సహాయం పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన పిల్లలకు నగదు ప్రోత్సహిస్తున్నాం ఉచిత ట్యూషన్ కూడా ఫౌండేషన్ తరపున నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను సెక్రెటరీ ముడసల కార్తీక్, ట్రెజరీ కుప్ప రామలక్ష్మి జనరల్ సెక్రెటరీ ఇమంది శ్రీనివాసరావు ఫౌండేషన్ మెంబెర్స్ మెరుగు రాము, కుప్ప శ్రీను, ముడసల బద్రి, పీతల రాజు, కుప్పసంతోష్, కొండ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 45/2022 in O.S. 34/2022
Between:
Sri Ganapathiraju Bangaru Raju and 4 others
(Plaintiffs 2 to 5 are Rep. by their Power of Attorney Holder **Sri Ganapathiraju Bangaru Raju** the 1st Plaintiff)
...Petitioners/Plaintiffs
And
Smt. Pandrinki Trinadhamma and 8 others ...Respondents/Defendants
NOTICE
To,
R-8: Sri Karri Trinadh Naidu,
S/o. Yellamnaidu, Hindu, Aged about 48 years, R/at H.No.C-59, BHPV, Sheela Nagar, Visakhapatnam.
Take notice that the plaintiffs filed the above I.A. in the above suit against you and other respondents for an ad interim injunction pending disposal of the suit and the said I.A. stands posted to **24-03-2025** for your appearance before the above said Hon'ble Court. Therefore, take notice that you the 8th respondent in the above suit, are hereby directed to appear before the above Hon'ble Court on **24-03-2025** at **10:30 A.M.** either in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above proceedings; and also take notice that in default of your appearance before the above Hon'ble Court on the aforesaid day, the above I.A. will be heard and determined in your absence.
A.V. SURYANARAYANA
Advocate for Petitioners
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 34/2022
Between:
Sri Ganapathiraju Bangaru Raju and 4 others
(Plaintiffs 2 to 5 are Rep. by their Power of Attorney Holder **Sri Ganapathiraju Bangaru Raju** the 1st Plaintiff) ...Plaintiffs
And
Smt. Pandrinki Trinadhamma and 8 others ...Defendants
SUMMONS
To,
D-8: Sri Karri Trinadh Naidu,
S/o. Yellamnaidu, Hindu, Aged about 48 years, R/at H.No.C-59, BHPV, Sheela Nagar, Visakhapatnam.
Please take notice that the plaintiffs filed the above suit against you and other defendants for a permanent injunction and the said suit stands posted to **24-03-2025** for your appearance before the above said Hon'ble Court. Therefore, take notice that you the 8th defendant in the above suit, are hereby directed to appear before the above Hon'ble Court on **24-03-2025** at **10:30 A.M.** either in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above proceedings; and also take notice that in default of your appearance before the above Hon'ble Court on the aforesaid day, the above suit will be heard and determined in your absence.
A.V. SURYANARAYANA
Advocate for Plaintiffs
Visakhapatnam